GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 24-09-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# ప్రభుత్వ కార్యాలయంలో కునుకు..!
# గాఢనిద్రల్లో ప్రజా పాలన




ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వ కార్యాలయంలోనే, విధుల నిర్వహణపై ఆరోపణలు వెల్లువెత్తడం మర్రిగూడలో చర్చనీయాంశంగా మారింది. మండల ప్రజలకు వివిధ ప్రభుత్వ సేవలు అందించాల్సిన ఎంపీడీఓ కార్యాలయంలో, కొందరు సిబ్బంది పనితీరుపై స్థానికంగా విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా విధి సమయంలో ఓ సీనియర్ అసిస్టెంట్ తన ఛాంబర్‌లో నిద్రిస్తున్నట్లు కనిపించారనే, ఆరోపణలు అధికారుల పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయంలో ఇలాంటి పరిస్థితులపై ఫిర్యాదులు రావడం, పర్యవేక్షణ వ్యవస్థ తీరును ప్రశ్నార్థకం చేస్తోంది. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయానికి వస్తుంటే అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండటం అత్యవసరం. దరఖాస్తులు స్వీకరించడం నుంచి సంబంధిత రికార్డుల పరిశీలన, ఫైళ్ల పరిష్కారం వరకు ప్రతి ప్రక్రియలో సమయపాలన, బాధ్యతాయుతమైన పనితీరు ఉండాలి. హాజరు నమోదు చేయడం మాత్రమే విధి నిర్వహణ కాదని, కేటాయించిన బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించడమే ప్రభుత్వ ఉద్యోగి అసలు బాధ్యతని ప్రజలు పేర్కొంటున్నారు.



2లో




# 13 ఏళ్ల నిరీక్షణకు తెర..

- భూములు కోల్పోయిన పేదలకు ఇంటి పట్టాలు
- తొగర్‌పల్లి సర్వే నంబర్ 418లో 93 మందికి 125 గజాల చొప్పున పట్టాలు
- జగ్గారెడ్డి కృషితో ఇళ్ల స్థలాల కేటాయింపునకు జీఓ
- నిర్మలా జగ్గారెడ్డి చేతుల మీదుగా పంపిణీ

5లో



# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

- నోటీసులు అందుకున్న ఓటర్లు హియరింగ్‌కు హాజరయ్యేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు చర్యలు తీసుకోవాలి
- రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ బి. చెన్నయ్య




8లో

# ప్రభుత్వ కార్యాలయంలో కునుకు..!

# గాఢనిద్రల్లో ప్రజా పాలన

**మర్రిగూడ (క్రైమ్ మిర్రర్):** మర్రిగూడ ఎంపీడీఓ కార్యాలయంలో సూపరిండెంట్ లోపల, బయట తిరుగుతూ ఫోన్‌లో ఎక్కువ సమయం గడుపుతున్నారనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి.!? విధులకు సంబంధించిన పనులపై అవసరమైన శ్రద్ధ చూపడం లేదని కొందరు విమర్శిస్తున్నారు.! కార్యాలయ సిబ్బంది విధులకు ఎప్పుడు వస్తున్నారు, ఎప్పుడు వెళ్తున్నారు, అప్పగించిన పనులు పూర్తవుతున్నాయా అనే అంశాలపై, తగినంత బాధ్యత లేదన్న ఆరోపణలు వినపడుతున్నాయి. పర్యవేక్షణ వ్యవస్థ సమర్థంగా పనిచేస్తేనే సిబ్బంది హాజరు, పనితీరు, ప్రజలకు అందుబాటు వంటి అంశాలు నిరంతరం పర్యవేక్షణలో ఉంటాయి. అయితే పర్యవేక్షణపైనే ఆరోపణలు రావడంతో, మొత్తం కార్యాలయ పనితీరును ఒకసారి సమీక్షించాల్సిన అవసరం ఏర్పడిందని స్థానికులు అంటున్నారు. సంబంధిత తేదీల బయోమెట్రిక్ హాజరు వివరాలు, హాజరు రిజిస్టర్లు, విధుల కేటాయింపు వివరాలు, పెండింగ్ దరఖాస్తులు, కార్యాలయ రికార్డులు పరిశీలిస్తేనే సిబ్బంది విధి నిర్వహణపై వాస్తవ పరిస్థితి బయటపడే అవకాశం ఉంది. కార్యాలయంలో నిద్రపోతున్న వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు ఉన్నత అధికారులను కోరుతున్నారు.

**సొంత ఇల్లు కాదు కదా.. ప్రభుత్వ కార్యాలయంలో నిద్ర ఏంటి..!**

మర్రిగూడ ఎంపీడీఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్, సూపరిండెంట్ పై, వస్తున్న ఆరోపణలకు పూర్తి స్థాయిలో తెరపడాలంటే జిల్లా ఉన్నతాధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. ముందస్తు సమాచారం లేకుండా తనిఖీ చేపడితే, కార్యాలయంలో వాస్తవ పరిస్థితిని అంచనా వేయడానికి అవకాశం ఉంటుందని వారు చెబుతున్నారు. సిబ్బంది హాజరు, కార్యాలయ సమయపాలన, ప్రజలకు అందుబాటు, పెండింగ్ పనులు, ఫైళ్ల పరిష్కారం, పర్యవేక్షణ విధానం వంటి అంశాలపై సమగ్రంగా పరిశీలన జరపాలని కోరుతున్నారు. అవసరమైతే సంబంధిత సిబ్బంది నుంచి వివరణ తీసుకుని, రికార్డులను పరిశీలించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయం అంటే ప్రజలకు సేవలందించే కేంద్రం. అక్కడ విధుల నిర్వహణపై ఆరోపణలు వచ్చినప్పుడు వాటిని నిర్లక్ష్యం చేయకుండా, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడం ఉన్నతాధికారుల బాధ్యత. మర్రిగూడ ఎంపీడీఓ కార్యాలయంలో ప్రస్తుతం వినిపిస్తున్న ఆరోపణలు నిజమా? పర్యవేక్షణలో లోపాలున్నాయా? లేక ఆరోపణల వెనుక వాస్తవ పరిస్థితి మరేదైనా ఉందా? అన్నది అధికారిక పరిశీలనతోనే తేలాలి. జిల్లా యంత్రాంగం ఆకస్మిక తనిఖీ నిర్వహించి వాస్తవాలను బయటపెడితే ఈ వివాదానికి స్పష్టమైన సమాధానం లభించే అవకాశం ఉంది.






## డిప్యూటీ సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన డీసీసీ అధ్యక్షురాలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షురాలిగా నూతనంగా నియమితులైన చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి మరియు జిల్లా సమగ్ర అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై డిప్యూటీ సీఎంతో చర్చించారు. ఈ ప్రయాణంలో ఆయన పూర్తి సహకారం అందించాలని కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారు. అనంతరం రంగారెడ్డి జిల్లాకు చెందిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయాన్ని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా వారు చర్చించారు.

## చెందిప్ప గేట్ హనుమాన్ ఆలయం పరిసరాల్లో రసాయన పౌడర్

**జంతువులు, పక్షులకు ప్రమాదం పొంచి ఉందా?**

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** చెందిప్ప గేట్ హనుమాన్ ఆలయం పరిసర ప్రాంతాల్లో గుర్తుతెలియని రసాయన పౌడర్‌ను వేస్తున్నారనే ఆరోపణలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రసాయన పదార్థాలను జంతువులు, పక్షులు పొరపాటున ఆహారంగా భావించి తింటే వాటి ఆరోగ్యానికి తీవ్ర హాని కలిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఆలయ పరిసరాలు కావడంతో భక్తులు, ప్రజలు, పశువులు, పక్షులు తరచుగా సంచరిస్తుంటారని, ఇలాంటి పదార్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అసలు ఆ పౌడర్ ఏమిటి? దానిలో ఏ రసాయనాలు ఉన్నాయి? ఎక్కడి నుంచి తీసుకొచ్చారు? అనే విషయాలపై సంబంధిత అధికారులు పరిశీలించి, అవసరమైతే నమూనాలను సేకరించి ప్రయోగశాలలో పరీక్షలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. జంతువులు, పక్షులకు ఎలాంటి ప్రమాదం కలగకుండా వెంటనే ఆ ప్రాంతాన్ని పరిశీలించి, రసాయన పదార్థాలను తొలగించి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు



# గణేష్ ఉత్సవాలు ఐక్యతకు ప్రతీకలు.


**గణపయ్య లడ్డూకు భక్తుల్లో ఎంతో ప్రత్యేకత.**

**మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్..**

**క్యాన్వాసింగ్ ఏజెంట్స్ అసోసియేషన్ లడ్డూ వేలం పాటలో**

**రూ.1,31,116లకు దక్కించుకున్న వ్యాపారి గౌని ఉకలాద్రి.**

**కోదాడ సెప్టెంబర్ 23 ( క్రైమ్ మిర్రర్):** కోదాడ : గణేష్ ఉత్సవాలను క్యాన్వాసింగ్ ఏజెంట్స్ అసోసియేషన్ గత 35 ఏళ్ళు గా ఐక్యత తో భక్తి భావాన్ని పెంపొందించేలా నిర్వహించుకోవడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బుధ వారం కోదాడ క్యాన్వాసింగ్ ఏజెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యం లో వర్తక సంఘం వీధి లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన పూజలు, లడ్డూ పాట లో ఆయన మాట్లాడారు.గణపయ్య ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. కోదాడ పట్టణంలో క్యాన్వాసింగ్ ఏజెంట్స్ అసోసియేషన్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారని కొనియాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన గణపయ్య లడ్డూ ప్రసాదం వేలం పాటకు భక్తుల నుంచి విశేష స్పందన లభించింది. క్యాన్వాసింగ్ ఏజెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు గట్ల కోటేశ్వరరావు నిర్వహించిన లడ్డూ వేలం పాటలో వ్యాపారి గౌని ఉకలాద్రి రూ.1,31,116లకు లడ్డూను దక్కించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ఉకలాద్రి కుటుంబ సభ్యులకు లడ్డూ అందజేసి అభినందించారు.అనంతరం గణనాథుడి విగ్రహాన్ని ప్రత్యేక వాహనంలో ఊరేగింపుగా తీసుకెళ్లి భక్తుల జయజయధ్వానాల మధ్య నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో క్యాన్వాసింగ్ ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అర్వపల్లి హను మంత రావు, కార్యదర్శి గడ్డం రామ్ బాబు,ఉపాధ్యక్షుడు చాప గోవిందరావు, సహాయ కార్య దర్శి ఓరుగంటి శ్రీనివాస్,కోశాధికారి సముద్రాల బద్రీష్, అసోసియేషన్ సభ్యులు పర్వతాలు, రఘు, మధు,సురేందర్, బొడ్డ నాగేశ్వరావు, గట్ల కోటేశ్వరరావు, బిఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు నయీం,అసోసియేషన్ సభ్యులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



# నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ బి.చంద్రశేఖర్

క్రేన్లు, బోట్లు, ప్రథమ చికిత్స కేంద్రాల పరిశీలన

చెరువులో చెత్త వేయకుండా అవగాహన కల్పించాలి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** వినాయక విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రదేశంలో ప్రథమ చికిత్స సౌకర్యాలతో పాటు అన్ని సౌకర్యాలు ఉండాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. నల్గొండ జిల్లా చిట్యాల మండలం పెదకాపర్తి చెరువు వద్ద వినాయక విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రదేశాన్ని





ఆయన సందర్శించారు. విగ్రహాలు నిమజ్జనం చేసేందుకు ఉపయోగించే క్రేన్లు, వాహనాలు, బ్యారికేడింగ్, పారిశుధ్య సిబ్బంది, గజ ఈతగాళ్లు, బోట్లు, ప్రథమ చికిత్స కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రథమ చికిత్స కేంద్రంలో ఏర్పాటు చేసిన మందులను పరిశీలిస్తూ నిమజ్జనం సందర్భంగా అనుకోకుండా ప్రమాదాలు సంభవించినట్లయితే ప్రథమ చికిత్స నిర్వహించేందుకు బ్యాండేజీతో పాటు అయోడిన్, ఇతర మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే విగ్రహాలను నిమజ్జనం చేసిన తర్వాత పత్రి, పూలు, ఇతర చెత్తను చెరువులో వేయకుండా డస్ట్ బిన్ లో వేసే విధంగా అవగాహన కల్పించాలని, శానిటేషన్ సిబ్బంది తక్షణమే చెత్తను సేకరించి బయట వేయాలని చెప్పారు. విగ్రహాల నిమజ్జనంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఇన్చార్జి తహసిల్దార్ విజయ్, ఎంపీడీవో పాండు, నయాబ్ తాసిల్దార్ విజయ, ఎంపీ ఓ కోటేష్, పెద్దకాపర్తి సర్పంచ్ కాటన్ వెంకన్న, తదితరులు ఉన్నారు.

# అన్నదానానికి రూ.12 వేల విరాళం

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ ఊర్కొండ మండల కేంద్రంలోని కొత్త కాలనీలో వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి సందీప్ కుమార్ (మున్న) రూ.12,000 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా కొత్త కాలనీ పెద్దలు, యువతీ యువకులు, భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం వినాయక నిమజ్జన వేడుకలను భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొత్త కాలనీ వినాయక భక్త బృందం సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



# 31 వ వార్డు లో జాతీయ పోషణ మాసం -ఆహార వైవిధ్యం ప్రోటీన్ లపై వర్క్ షాప్ నిర్వహణ

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** 31 వార్డు లో ఐసిడిఎస్ ప్రాజెక్టు జగిత్యాల అర్బన్ టు సెక్టార్ 31 వ వార్డు కౌన్సిలర్ ఎండి రజియొద్దీన్ అధ్యక్షతన సూపర్వైజర్ ఆధ్వర్యంలో జాతీయ పోషణ వర్క్ షాపు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ఆకుకూరలు కూరగాయలు గింజ ధాన్యాలు పాలు గుడ్లు, చిరుధాన్యాలు మిల్లెట్స్, కొర్రలు ఆర్కలు, క్యారెట్ బీట్రూట్ అన్ని రకములైన పండ్లు ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా తల్లులకు చూపిస్తూ వారికి అవగాహన కలిగించడం జరిగినది రోజు ఆహారంలో ఆకుకూరలు కూరగాయలు పండ్లు పాలు గింజ ధాన్యాలు కుటుంబంలోని ప్రతి ఒక్కరూ తీసుకోవాలని మరియు గర్భిణీ స్త్రీలు బాలింతలు కిశోర బాలికలు పిల్లలలో రక్తహీనత లేకుండా పైన చెప్పిన విధంగా అన్ని రోజు ఆహారంలో తీసుకున్న వాళ్ళు ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించగలరని వివరించినది పిల్లలకు ఫోన్ ఇవ్వకూడదని దాని వల్ల కలిగే పరిణామాలు బాల్యవివాహాలు గూర్చి తల్లులకు అవగాహన కల్పించడం జరిగినది 31వ వార్డు కౌన్సిలర్ గారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే ప్రతి సమాచారాన్ని వార్డులో విస్తృతంగా ప్రచారం చేస్తూ అంగన్వాడీలో ఇచ్చే బాలామృతము ఎగ్స్ ఒకపూట సంపూర్ణ భోజనము మరియు బరువులు ఎత్తులు తల్లులు ప్రతి నెలలో తీయించుకొనవలనని పరిసరాల పరిశుభ్రత సీజనల్ వ్యాధుల గూర్చి తల్లులకు అవగాహన కలిగించనైనది. జగిత్యాల షి టీమ్ వాళ్ళు మహిళ సమస్యల గురించి వారి సేవల గురించి చెప్పడం జరిగింది మరియు మహిళ సాధికారత వాళ్ళు మహిళా విద్య ప్రాముఖ్యత గురించి చెప్పడం జరిగింది ఈరోజు ముఖ్యంగా జాతీయ పోషణ మాసంలో భాగంగా ఆహార వైవిధ్యం మరియు




ప్రోటీన్లు అదనంగా ఉండే ఆహార పదార్థాలపై వర్క్ షాపు నిర్వహించి పట్టణాలలో గ్రామాలలో తల్లులలో మార్పు పాటించే విధంగా వార్డులో ప్రచారము చేసి తల్లులకు అవగాహన కలిగించిన అంగన్వాడీ టీచర్ సుధారాణి మరియు మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లల యొక్క తలూలను అలేఖ్య కౌన్సిలర్ ఆధ్వర్యం లో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో 31వ వార్డు కౌన్సిలర్ ఎండి రజియుద్దీన్ సూపర్వైజర్ మమత షి టీమ్ కానిస్టేబుల్ పూజిత హబ్ టీమ్ స్వప్న వార్డ్ ఆఫీసరు ఆర్పి కౌసర్ ఆశ భాగ్యలక్ష్మి అంగన్వాడీ టీచర్ సుధారాణి గర్భవతులు బాలింతలు తల్లులు పిల్లలు కిశోర బాలికలు పాల్గొన్నారు .

# ఘనంగా ఆయుర్వేద వైద్య మహర్షి ధన్వంతరి జయంతి

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఆయుర్వేద వైద్య పితామహుడు, మహర్షి ధన్వంతరి (11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవం) జయంతిని బుధవారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం నందు ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ మంగళ, డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ ఆయుర్వేద వైద్య రంగంలో వచ్చిన విప్లవాత్మకమైన మార్పులు, ఆయుర్వేద గొప్పతనం, ఆహారపు అలవాట్లు ఔషధ మొక్కల వినియోగం, రోగులకు అందుతున్న సేవల గురించి వివరించారు. పురాతన కాలంలో ఆయుర్వేద వైద్య రంగానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపును తీసుకొచ్చిన వైద్య మహర్షి ధన్వంతరి చేసిన సేవలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. ప్రకృతిలో లభించే అనేక ఔషధ మొక్కలు వన మూలికల ద్వారా తయారు చేసిన మందులతో రోగులకు అద్భుతమైన సేవలు అందించారన్నారు. అనేకమంది రోగులు ప్రాణాపాయ స్థితి నుండి కోలుకొని సంపూర్ణమైన ఆరోగ్యంతో అనేక ఏళ్లపాటు సంతోషకరమైన జీవితాన్ని కొనసాగించారన్నారు. ఆయుర్వేద వైద్య రంగంలో అందుతున్న




సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని సంపూర్ణమైన ఆరోగ్యంతో ఆనందంగా జీవించాలని కోరారు. ప్రస్తుత సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలన్నారు. తద్వారా ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం హోమియో డాక్టర్ నీలిమ ఆధ్వర్యంలో రోగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యోగా ఇన్స్ట్రక్టర్ మంకెనపల్లి క్రాంతి కిరణ్, ప్రియాంక, ఫార్మసిస్ట్ మాన్ సింగ్, దేవయ్య, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గణపయ్యకు ఘనంగా పూజలు

బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో వినాయక మండపంలో ప్రత్యేక పూజలు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి(ఆమనగల్లు):** కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు పోస్ట్ ఆఫీస్ కాలనీలో బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పత్యనాయక్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, కౌన్సిలర్ పుల్లారెడ్డి అనూష శ్రీశైలం, కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ ఖాదర్ ముఖ్య అతిథులుగా హాజరై గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి ముఖ్య అతిథులను శాలువాలతో సత్కరించారు. అనంతరం భక్తులు గణనాథుడిని దర్శించుకుని



పూజల్లో పాల్గొన్నారు. గణపయ్య ఆశీస్సులతో ప్రజలు సంఖసంతో షాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మంచుకొండ విష్ణు, కరీం, సురేష్ నాయక్, సాయిబాబా, శంకర్, గాజుల వెంకటేష్, గుత్తి దామోదర్, మంచుకొండ చంద్రశేఖర్, గుత్తి శేఖర్, సారంగుల శివ, హరీష్, బజరంగ్ యూత్ సభ్యులు గుత్తి రాహుల్, లక్కీ, సచిన్, యశ్వంత్, చరణ్, భరత్, బాబీ, హర్షిత్, శరత్, అజయ్, నాని, రిక్కీ తదితరులు పాల్గొన్నారు.

# ఏదులాపురం మున్సిపాలిటీ సమస్యలపై కమిషనర్‌కి ఉద్యోగ సంఘాల వినతి

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి కి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేయగా సమస్యలపై సుదీర్ఘంగా చర్చించిన పిదప ఈ క్రింద తెలిపిన వాటిపై హామీ ఇవ్వడం జరిగింది. ప్రణాళికాబద్ధంగా గౌరవ మంత్రివర్యులు శ్రీనివాస రెడ్డి సహకారంతో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దామని తెలిపారు. పారిశుద్ధ్య పనులు రోజు విడిచి రోజు చేయిస్తానని, కుక్కల బెడదను నివారించుటకు కాంట్రాక్టర్కు అప్పగిస్తున్నామని పందులను కూడా విహరించకుండా చూస్తామని తెలిపారు. గతంలో ఉన్న మిషన్ భగీరథ పైపులను మరమ్మత్తు చేయించి పైపులు ఉన్నచోట నీటిని అందించుటకు చర్యలు తీసుకుంటామన్నారు ఎదులాపురం చెరువును నింపి మంచినీళ్లు అందిస్తున్నామని తెలిపారు రైతు బజార్ కి త్వరలో నిర్మాణం చేపడతామన్నారు 9 చోట్ల పార్కులను, ఓపెన్ జిమ్ములను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు వరంగల్ క్రాస్ రోడ్ నుండి కోదాడ క్రాస్ రోడ్ వరకు డివైడర్ను ఏర్పాటు చేసి సెంట్రల్ లైటింగ్ కొరకు టెండర్లు వేయడం పూర్తి అయిందని తెలిపారు సీసీ రోడ్లు డ్రైనేజీలకు సంబంధించి పాత కాంట్రాక్టర్లను తొలగించి కొత్తగా టెండర్లను ఆహ్వానించి టెండర్ల ప్రక్రియను పూర్తి చేయటం జరిగింది దసరా సెలవులలో పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు



లైబ్రరీని రోటరీ నగర్ నుంచి ఏదిలాపురంనకు షిఫ్ట్ చేస్తున్నట్లు తెలిపారు హామీ ఇచ్చిన కమిషనర్ గారికి ఉద్యోగ సంఘం కృతజ్ఞతలు తెలిపింది ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నాయకులు విజయ్, ఎర్రమళ్ళ శ్రీనివాసరావు ఉడుగు వెంకటేశ్వరరావు ,శోభన్ బాబు, రాములు నాయక్, మల్లయ్య, సాయిబాబా ,దేవయ్య, పుల్లయ్య. వెంగళరావు, వీరన్న, లచ్చు నాయక్, లింగయ్య, కేశయ నాయక్, పి. వెంకటేశ్వరరావు, వెంకటరమణ, వెంకటరెడ్డి, వెంకట్ రాములు, మల్లికార్జున్, అమ్మ,, రమేష్, శ్రీనివాస్, ఉస్మాన్ అలీ, రామ్మూర్తి,శివరావు, తదితరులు పాల్గొన్నారు

# ఆయుర్వేదంతోనే సంపూర్ణ ఆరోగ్యం!

**జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో 11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవం**

**ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్ చంద్రయ్య**

**జిల్లాలో 12 ఆసుపత్రుల ద్వారా ప్రత్యేక వైద్య సేవలు**

**మంచిర్యాల, సెప్టెంబర్ 23 ( క్రైమ్ మిర్రర్):** మారుతున్న జీవనశైలికి అనుగుణంగా సంపూర్ణ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడానికి, దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు ఆయుర్వేద వైద్యం ఎంతో దోహదపడుతుందని అదనపు జిల్లా కలెక్టర్ చంద్రయ్య పేర్కొన్నారు. జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం నిర్వహించిన 11వ ఆయుర్వేద దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్, ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ శ్రీధర్‌లతో కలిసి ప్రత్యేక ఆయుర్వేద ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..

**'ఆరోగ్యకరమైన భవిష్యత్తు - ఆయుర్వేదంతోనే'**

సాధ్యం' అనే ప్రధాన నినాదంతో జిల్లా వ్యాప్తంగా ప్రజా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మారుతున్న ఆహార అలవాట్లు, జీవనశైలి మార్పుల వల్ల తలెత్తుతున్న మధుమేహం,అధిక రక్తపోటు క్యాన్సర్, జీర్ణాశయ సంబంధిత అసంక్రమణ వ్యాధుల నివారణకు ఆయుర్వేదం అద్భుతంగా తోడ్పడుతుందని వివరించారు. మన పరిసరాల్లో లభించే ప్రాకృతిక మూలికల విశిష్టతను గుర్తించి, పూర్వీకులు, ఋషులు అందించిన ఈ దివ్య వైద్య విజ్ఞానాన్ని ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు నిత్యం యోగా, వ్యాయామం, ధ్యానం చేయడం వల్ల మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం లభిస్తాయని సూచించారు.

**ఉచితంగా ఆయుర్వేద మందుల పంపిణీ**

జిల్లా వ్యాప్తంగా ఉన్న 12 ఆయుర్వేద ఆసుపత్రుల ద్వారా ప్రజలకు నిరంతరం మెరుగైన వైద్య సేవలతో పాటు ఉచితంగా మందులు అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఆయుర్వేద మందుల వాడకం వల్ల సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని, ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, వృద్ధులు, చిన్నపిల్లలకు ఇది ఎంతో సురక్షితమైనదని వెల్లడించారు. ప్రజలు అర్హులైన ఆయుర్వేద వైద్యుల సలహాలు తీసుకుంటూ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**సికిల్ సెల్ ఎనీమియా బాధితులకు అవగాహన**

ఆసుపత్రిలో నిర్వహించిన సదరమ్ క్యాంప్‌నకు సికిల్ సెల్ ఎనీమియా పరీక్షల నిమిత్తం వచ్చిన బాధితులకు, వారి తల్లిదండ్రులకు ఆయుర్వేద వైద్య ప్రాశస్త్యంపై వైద్యాధికారులు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, అల్లాడి శ్రీనివాస్, సబ్‌మిట్ అధికారి శ్రీనివాస్, జిల్లా ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ నీరజ, జిల్లా ప్రోగ్రామ్ అధికారి రవీందర్ రాథోడ్‌లతో పాటు వైద్యులు సంజయ్, శ్రీదేవి, శ్రుతి, ఆసుపత్రి సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.








# మాదాపూర్ యువసేన టీమ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ....

**క్రైమ్ మిర్రర్ మాదాపూర్ :** మాదాపూర్ లో ని మాదాపూర్ యువ సేన టీమ్ ఆధ్వర్యంలో బుధవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమం భక్తి, సేవాభావంతో కొనసాగింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా గణేష్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కమిటీ సభ్యులు ఆకాంక్షించారు. భక్తి కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందుతాయని వారు తెలిపారు.

# నేరడ మహామ్మాయి ఆలయంలో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

**31,116/-లకు లడ్డు వేలం - కన్నుల పండుగగా నిమజ్జన శోభాయాత్ర**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం నేరడ గ్రామం శ్రీ శ్రీ మహామ్మాయి శాంభవి దేవి ఆలయంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు అట్టహాసంగా ఆలయ ప్రధానార్చకులు పెందోట సత్యనారాయణ,సహ అర్చకులు శివ కిరణ్ అర్చకత్వంలో నిర్వహించడం జరిగింది.తొమ్మిది రోజులు ఆ గణనాథుడు అత్యంత వైభవోపేతంగా పూజలు అందుకొని బుధవారం గణనాథుని నిమజ్జన శోభాయాత్ర కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది. అనంతరము వేలంపాటలో తట్టుకునూరు శివప్రసాద్ రు. 31,116/- లడ్డును దక్కించుకున్నారు.అనంతరము దేవాలయ చైర్మన్ పెందోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామస్తులందరి సహకారంతో తొమ్మిది రోజుల నవరాత్రి ఉత్సవాలు ఎంతో ఘనంగా విజయవంతమయ్యాయి,ఉత్సవాలను దిగ్విజయంగా నిర్వహించడానికి సహకరించిన భక్తులకు యువకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,లడ్డును దక్కించుకున్న శివప్రసాద్ కు అభినందనలు తెలియజేశారు.రాబోయే రోజుల్లో ఆలయ అభివృద్ధికి ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పోలోజు ఈశ్వర చారి,పెందోట శంకరాచారి,చెన్నోజు పాండు,చెన్నోజు విష్ణుమూర్తి, సంకోజు నరసింహ చారి, కొమ్మోజు శ్రీనివాసాచారి, కటకం రమేష్, బొల్లోజు రఘు, రవిశంకర్, శ్రీనివాస్ చారి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ సాయి బాలా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం...



**క్రైమ్ మిర్రర్ మాదాపూర్:** మాదాపూర్ డివిజన్ పరిధిలోని అయ్యప్ప సొసైటీ లో శ్రీ సాయి బాలా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన ఈ అన్నదానం కార్యక్రమం లో స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. నిరుపేదలకు, వృద్ధులకు కడుపునిండా భోజనం పెట్టడం ఎంతో సంతోషంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. సేవా కార్యక్రమాల్లో శ్రీ సాయి బాలా యూత్ అసోసియేషన్ ముందుంటుందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్, సభ్యులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా మరియు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు .

## వెంకటాపురం గణనాథుని ఆశీస్సులు గ్రామంపై ఉండాలి: మహేందర్ రెడ్డి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ 6వ వార్డు వెంకటాపురం గ్రామంలో హనుమాన్ యువసేన ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు వినాయక నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతిరోజు ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలతో భక్తులకు అన్నదానం నిర్వహించడం జరిగింది. ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన గణనాథుని లడ్డూ వేలం పాటలో కొమ్మిడాల మహేందర్ రెడ్డి రూ.35,816లకు లడ్డూను కైవసం చేసుకున్నారు. అనంతరం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ లడ్డూ దక్కడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని, గణనాథుని ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని అన్నారు. గ్రామంలో కులమతాలకు అతీతంగా ఐక్యతతో ఇలాంటి ఉత్సవాలు ప్రతి ఏటా ఘనంగా జరగాలని ఆకాంక్షించారు. అనంతరం యువసేన సభ్యులు మహేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# చిమ్మపూడి చెరువుకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు విడుదల

### రైతుల్లో హర్షం.. మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు


**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** రఘునాథపాలెం మండలంలోని చిమ్మపూడి గ్రామ రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా గ్రామంలోని చెరువుకు నీటిని విడుదల చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో చెరువుకు నీరు చేరడంతో గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేశారు. చెరువులోకి సాగునీరు చేరడంతో పంటలకు అవసరమైన నీటి లభ్యత మెరుగుపడుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. సాగునీటి సమస్యకు పరిష్కారం చూపే దిశగా చేపట్టిన ఈ చర్య పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నర్సిరెడ్డి మాట్లాడుతూ.. రైతుల సాగునీటి అవసరాలను గుర్తించి చెరువుకు నీటిని విడుదల చేయడం సంతోషకరమైన విషయమన్నారు. నీటి లభ్యతతో రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు తూము సత్యనారాయణ, కాసిని శ్రీనివాస్ రావు, షేక్ రహీం పాషా, దొంతు వెంకన్న, పొన్నం నాగయ్య తదితర నాయకులు, రైతులు పాల్గొన్నారు.





# 13 ఏళ్ల నిరీక్షణకు తెర..

### భూములు కోల్పోయిన పేదలకు ఇంటి పట్టాలు
### తొగర్‌పల్లి సర్వే నంబర్ 418లో 93 మందికి 125 గజాల చొప్పున పట్టాలు
### జగ్గారెడ్డి కృషితో ఇళ్ల స్థలాల కేటాయింపునకు జీఓ
### నిర్మలా జగ్గారెడ్డి చేతుల మీదుగా పంపిణీ



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 23:** ఏళ్ల తరబడి సొంతింటి స్థలం కోసం ఎదురుచూస్తున్న భూములు కోల్పోయిన పేదల నిరీక్షణకు తెరపడింది. తొగర్‌పల్లి, అలియాబాద్ గ్రామాలకు చెందిన 93 మంది లబ్ధిదారులకు ఇంటి స్థలాల పట్టాలను బుధవారం పంపిణీ చేశారు. తొగర్‌పల్లి సర్వే నంబర్ 418లో ఒక్కొక్కరికి 125 గజాల చొప్పున స్థలాలను కేటాయించారు. తొగర్‌పల్లి గ్రామానికి చెందిన 72 మంది, అలియాబాద్‌కు చెందిన 21 మంది లబ్ధిదారులు పట్టాలు అందుకున్నారు. తొగర్‌పల్లి, అలియాబాద్ ప్రాంతాల్లో భూములు కోల్పోయిన కుటుంబాలకు 2011లో ఇంటి స్థలాల కేటాయింపు ప్రక్రియ చేపట్టినప్పటికీ, అనంతరం ప్రభుత్వం మారడంతో లబ్ధిదారులకు స్థలాల పొజిషన్ అందలేదు. దీంతో సొంతింటి స్థలం కోసం వారు ఏళ్ల తరబడి అధికారులను, ప్రజాప్రతినిధులను ఆశ్రయించారు. సమస్య పరిష్కారం కోసం మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పలుమార్లు అసెంబ్లీలో ప్రస్తావించడంతో పాటు గత ఏడాది రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి సమస్యను వివరించినట్లు తెలిపారు. అనంతరం మంత్రి అప్పటి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతికి సూచనలు చేయడంతో స్థలాల కేటాయింపునకు చర్యలు ప్రారంభమయ్యాయి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఇళ్ల స్థలాల కేటాయింపుపై కొనసాగుతున్న నిషేధం నేపథ్యంలో తొగర్‌పల్లి లబ్ధిదారుల కోసం జీఓ జారీ అయిందని కార్యక్రమంలో పేర్కొన్నారు. తొగర్‌పల్లి సర్వే నంబర్ 418లో లబ్ధిదారులకు నిర్మలా జగ్గారెడ్డి పట్టాలను అందజేశారు. 13 ఏళ్లుగా కొనసాగుతున్న సమస్య పరిష్కారం కావడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సీడీసీ చైర్మన్ రామ్‌రెడ్డి, నాయకులు నర్సింహారెడ్డి, కొండాపూర్, అలియాబాద్ గ్రామ సర్పంచులు, తహసీల్దార్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## అల్మాస్‌గూడలో వినాయకుని ఉత్సవాల్లో పాల్గొన్న శివసేన రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** అల్మాస్‌గూడలోని శ్రీ రామాంజనేయ భక్త భజన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్న వినాయకుని ఉత్సవాల్లో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేన రెడ్డి పాల్గొని, విఘ్న వినాయకుని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, శ్రీ రామాంజనేయ భక్త భజన మండలి కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు



మరియు భక్తులు శివసేన రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బోయపల్లి వెంకటరెడ్డి, ఏనుగు లక్ష్మారెడ్డి, బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, రామిడి కృష్ణారెడ్డి, మెరుగు రమేష్ రెడ్డి, దెండు శశిధర్ రెడ్డి, సుమన్ గౌడ్, గణేష్ రెడ్డి, బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులు పర్వతి గణేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించిన సుడా చైర్మన్ దంపతులు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఖమ్మం నగరంలోని రోటరీనగర్‌లో గల సుడా చైర్మన్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈరోజు నిమజ్జన కార్యక్రమం సందర్భంగా ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు. నవరాత్రుల సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో భక్తులకు అల్పాహారం, భోజనం, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అర్చకులు చైర్మన్ దంపతులకు, ఆదిత్య రెసిడెన్సీ కమిటీ సభ్యులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య రెసిడెన్సీ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## అక్రమ షెడ్ల నిర్మాణాలపై చర్యలు చేపట్టిన జిహెచ్ఎంసి అధికారులు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలో జిహెచ్ఎంసి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న అనధికారిక షెడ్లపై జిహెచ్ఎంసి అధికారులు చర్యలు చేపట్టారు. జిహెచ్ఎంసి యాక్ట్, 1955లోని సెక్షన్ 461–ూ కింద నిబంధనల ప్రకారం ఈ చర్యలు చేపట్టారు. డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, అనుమతులు లేకుండా చేపడుతున్న పలు అక్రమ నిర్మాణాలను సీజ్ చేశారు. సుల్తాన్‌పూర్ గ్రామం: సర్వే నం. 60, 61లో అనధికారికంగా నిర్మిస్తున్న షెడ్, బాలాపూర్ గ్రామం: సర్వే నం. 8, 9, 10లో అనధికారికంగా నిర్మిస్తున్న షెడ్, మల్లాపూర్ గ్రామం: సర్వే నం. 2లో నిర్మాణాలను నోటీసులతో సీజ్ చేశారు. ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణ పనులు చేపట్టరాదని అధికారులు స్పష్టం చేశారు. నిబంధనలను ఉల్లంఘించి అనధికారిక నిర్మాణాలు చేపట్టినట్లయితే జిహెచ్ఎంసి యాక్ట్ ప్రకారం నోటీసులు, సీజ్ మరియు ఇతర చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలో అనధికారిక నిర్మాణాలపై క్షేత్రస్థాయి తనిఖీలు మరియు చర్యలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసిపి బడంగ్‌పేట్ సర్కిల్ కళ్యాణ్ చక్రవర్తి, టిపిఎస్ సాయికిరణ్ మరియు టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.




## లిటిల్ స్టార్స్ హైస్కూల్‌లో ఘనంగా 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమం


**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** శంకర్ పల్లి లో స్థానిక లిటిల్ స్టార్స్ హైస్కూల్ ఆవరణలో 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శంకర్‌పల్లి మున్సిపాలిటీ 3వ వార్డు సభ్యురాలు గుండా గిరిజా చంద్రశేఖర్ హాజరై పాఠశాల యాజమాన్యం, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గుండా చంద్రశేఖర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అమ్మను ఎంతగా ప్రేమిస్తామో, అంతే ప్రేమతో ప్రకృతిని కూడా కాపాడుకోవాలని, 'ఏక్ పేడ్ మా కే నామ్' స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే పచ్చదనం ప్రాముఖ్యతను తెలుసుకొని మొక్కలను నాటడం, వాటిని సంరక్షించడం అలవర్చుకోవాలని అన్నారు. పాఠశాల కరస్పాండెంట్ సంజీత్



కుమార్, ప్రిన్సిపాల్ స్వర్ణలత మాట్లాడుతూ విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆనంద్ కుమార్, ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లిలో 'సేవా సంకల్ప అభియాన్' సింగారెడ్డిపాలెం అంగన్వాడీ స్కూల్‌లో శ్రమదానం

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** భారతీయ జనతా పార్టీ నాయకత్వం, కార్యకర్తలు ప్రజాసేవే పరమావధిగా ముందుకు సాగుతున్నారు. దేశ ప్రధాని ప్రియతమ నాయకులు శ్రీ నరేంద్ర మోదీ జన్మదిన పురస్కరించుకుని నేలకొండపల్లి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో "సేవా సంకల్ప అభియాన్" కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 17వ తేదీ వరకు నెల రోజుల పాటు జరిగే ఈ సేవా పక్షోత్సవాల్లో భాగంగా మండల వ్యాప్తంగా పలు సామాజిక, సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. కార్యక్రమంలో భాగంగా సింగారెడ్డిపాలెం గ్రామంలోని అంగన్వాడీ స్కూల్ ఆవరణలో బిజెపి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ గారి నాయకత్వంలో ప్రత్యేక పరిశుభ్రత (శ్రమదానం) కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. పాఠశాల ప్రాంగణంలో ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించి, చిన్నారులకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు పరిసరాలను శుభ్రపరిచారు. ఈ శ్రమదాన కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలతో పాటు అంగన్వాడీ స్కూల్ టీచర్ కూడా స్వచ్ఛందంగా భాగస్వాములై పరిసరాల పరిశుభ్రతలో పాలుపంచుకోవడం విశేషం. చిన్న పిల్లలు చదువుకునే ప్రాంగణం పరిశుభ్రంగా ఉంటేనే వారి ఆరోగ్యం బాగుంటుందని, మోదీ గారి "స్వచ్ఛ భారత్" పిలుపును స్ఫూర్తిగా తీసుకుని ఈ కార్యక్రమం పూర్తి చేసినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా మండల




అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో ముందుకు వెళ్తోందని, వారి ఆశయాలకు అనుగుణంగానే ఈ నెల రోజుల పాటు నేలకొండపల్లి మండలంలో ప్రజలకు ఉపయోగపడేలా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ఈసీ నెంబర్ షరీఫుద్దీన్ మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు మండల ఉపాధ్యక్షులు పురాణం దివాకర్ కొండా హర్షవర్ధన్ బిజెపి నాయకులు గెల్లా చక్రపాణి. ధారావతు వీరు నాయక్ బానోతు శ్రీనివాస్ తుపాకుల సంజన, అంగన్వాడీ సిబ్బంది మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గణనాథుడి సన్నిధిలో గోలి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు

### కల్వకుర్తి పట్టణంలోని పలు వినాయక మండపాల సందర్శన

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా మండపాల్లో కొలువుదీరిన గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో స్వామివారి ఆశీస్సులు పొందారు. వినాయక మండపాల నిర్వాహకులు, భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న గోలి శ్రీనివాస్ రెడ్డి ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని గణనాథుడిని ప్రార్థించారు. అలాగే కల్వకుర్తి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలకు అన్ని విధాలా మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు ఆయనకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాగులు నాయక్, కల్వకుర్తి కౌన్సిలర్ రామ్ నాయక్, మాజీ కౌన్సిలర్ తాహిర్ అలీ, మాజీ సర్పంచ్ అంజి నాయక్, వార్డు సభ్యులు ముత్యాల నరేష్, కృష్ణతో పాటు నాయకులు బాలు, మహేష్, శ్రీను, సాయి, మొగులలీ, గణేష్, అనిల్, సాయి కుమార్, మధు, కార్తీక్, రాజు, అంజి, నితిన్, వంశీ తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా గణపతి హోమం

**బొమ్రాస్పేట్ (క్రైమ్ మిర్రర్):** బొమ్రాస్పేట్ మండల పరిధిలోని తుంకిమెట్ల గ్రామంలో ఓం జండా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా గణపతి పూజ గణపతి హోమం అర్చకులు ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థించారు. అనంతరం భక్తులు స్వామి మొక్కులు చెల్లించుకుని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మహిళా భక్తులు పాల్గొన్నారు.

## సరళ మైసమ్మ దేవాలయంలో నారాయణపురం కుమ్మర్లకు హక్కులు కల్పించాలి.

### నారాయణపురం కుమ్మరి సంఘం అధ్యక్షులు లారీ బిక్షం

**క్రైమ్ మిర్రర్, సంస్థాన్ నారాయణపురం:-** సరళ మైసమ్మ దేవాలయంలో నారాయణపురం కుమ్మర్లకు హక్కులు కల్పించాలని బుధవారం నాయబ్ తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. అంతకుముందు స్థానిక ఎంపీడీవో, ఎస్ఐ కి కూడా కుమ్మరి సంఘం తరఫున వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కుమ్మరి సంఘం నారాయణపురం గ్రామ శాఖ అధ్యక్షుడు చిలువేరు లారీ బిక్షం మాట్లాడుతూ... నారాయణపురం రెవిన్యూ పరిధిలోని రాచకొండ గ్రామంలో ఉన్న సరళ మైసమ్మ దేవాలయం వద్ద గ్రామ పూజారులుగా నారాయణపురం కుమ్మర్లకు హక్కులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. హిందూ సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవించి అధికారులు స్థానిక గ్రామస్తులు కూడా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కులవృత్తిలో భాగంగా దేవాలయం వద్ద అవకాశం కల్పించేలా అధికారులు చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి చిలువేరు సైదులు, ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి గాలయ్య, సభ్యులు చిలువేరు అంజయ్య, చిలువేరు శంకర్,చిలువేరు ముత్యాలు,చిలువేరు క్రిష్టయ్య,సత్తయ్య, బిక్షమయ్య,వెంకులు, రత్తిపల్లి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.






# అక్రమ క్రషర్, మైనింగ్ అనుమతులు రద్దు చేయాలి

### ఆమనగల్లు తహసిల్దార్ కార్యాలయం ముందు కొనసాగుతున్న దీక్ష

### దీక్షకు సంఘీభావం తెలిపిన పర్యావరణవేత్త ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఆమనగల్లు):** రంగారెడ్డి జిల్లా అమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామ శివారులో కొనసాగుతున్న క్రషర్, మైనింగ్ కార్యకలాపాలను వెంటనే నిలిపివేసి, వాటికి సంబంధించిన అనుమతులను రద్దు చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. అక్రమ మైనింగ్, బ్లాస్టింగ్ కారణంగా తమ ఇళ్లు పగుళ్లకు గురవుతున్నాయని, బోర్లు దెబ్బతింటున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. భారీగా ఎగిసిపడుతున్న దుమ్ము, ధూళి కారణంగా పంటలు దెబ్బతినడంతో పాటు పశువులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. క్రషర్, మైనింగ్ కార్యకలాపాల వల్ల గ్రామంలో పర్యావరణ కాలుష్యం పెరుగుతోందని, ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడుతోందని గ్రామస్థులు పేర్కొన్నారు. బ్లాస్టింగ్ సమయంలో భారీ శబ్దాలు, ప్రకంపనలతో ఇళ్లలోని గోడలు, నిర్మాణాలు దెబ్బతింటున్నాయని ఆరోపించారు. సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా తగిన చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. క్రషర్‌ను వెంటనే నిలిపివేసి, మైనింగ్ అనుమతులను రద్దు చేయడంతో పాటు ప్రజలకు, పర్యావరణానికి నష్టం కలిగిస్తున్న కార్యకలాపాలపై సమగ్ర విచారణ జరిపించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. తమ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే వరకు ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో గ్రామస్థులు చేపట్టిన నిరాహార దీక్ష బుధవారం ఐదో రోజుకు చేరుకుంది. దీక్షకు పర్యావరణవేత్త ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ మైనింగ్, క్రషర్ కార్యకలాపాల వల్ల పర్యావరణానికి, ప్రజారోగ్యానికి తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం



ఉందన్నారు. గ్రామస్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని కోరారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించి, మైనింగ్ మరియు క్రషర్ అనుమతులపై సమగ్రంగా పరిశీలన జరిపి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న కార్యకలాపాలపై చర్యలు తీసుకోవాలని ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి డిమాండ్ చేశారు. గ్రామస్థుల ఆందోళనకు న్యాయం జరిగేలా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాలపట్ల నరేందర్ రెడ్డి, శ్రీపాతి పుల్లారెడ్డి, శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటిసి సభ్యులు శ్రీపాతి శశిధర్ రెడ్డి, సింగం సీనయ్య, వీరేష్ గౌడ్, వాటికోట కృష్ణ, వార్డు సభ్యులు కంబాలపల్లి బాలు, షేక్ సాజిద్, విజయ్, కృష్ణయ్య, సతీష్ రెడ్డి, శేఖర్ రెడ్డి, అమరేష్ రెడ్డి, గోవిందు కొండయ్య, బర్ల వెంకటయ్య, రామచంద్రయ్య, శ్రీను, శివ కుమార్, రాజు, అషు, కాజమ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

# అనధికార కరెంట్ కోతలతో ఎండిపోతున్న పంటలు..



### రైతులకు 24 గంటల విద్యుత్ అందించి పంట పొలాలను కాపాడాలి

### సిపిఎం డిమాండ్

**క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:-** విచ్చలవిడిగా విధిస్తున్న అనధికార కరెంట్ కోతల వల్ల పంట పొలాలు నిలువునా ఎండిపోతున్నాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు 24 గంటల నిరంతర విద్యుత్‌ను సరఫరా చేసి పంట పొలాలను కాపాడాలి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం భువనగిరిలోని సుందరయ్య భవన్‌లో సిపిఎం భువనగిరి మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన హామీలకు, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలకు అస్సలు పొంతన లేదని మండిపడ్డారు. నమ్ముకున్న వర్షాలు లేక, భూగర్భ జలాధారాలపై ఆధారపడి రైతులు పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు ఇప్పుడు కరెంట్ కోతల కారణంగా కండ్ల ముందే ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మోటార్లు నడవడానికి సరిపడా విద్యుత్ అందకపోవడంతో, చేతికొచ్చే దశలో ఉన్న పంటలు దెబ్బతింటున్నాయని, దీనివల్ల రైతులు తీవ్ర ఆర్థిక నష్టాల్లో కూరుకుపోయే ప్రమాదం ఉందని ఆవేదన వెలిబుచ్చారు. రైతు సంక్షేమ ప్రభుత్వం అని చెప్పుకుంటున్న పాలకులు క్షేత్రస్థాయిలో కరెంట్ కోతలను అరికట్టడంలో ఘోరంగా విఫలమయ్యారని వారు విమర్శించారు. కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితుల్లో రైతులు రాత్రి వేళల్లో కూడా పొలాల వద్దే పడిగాపులు కాయాల్సి వస్తోందని, ప్రభుత్వ ఉదాసీన వైఖరి వల్ల అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భువనగిరి మండల వ్యాప్తంగా అన్ని వ్యవసాయ కనెక్షన్లకు ఎలాంటి కోతలు లేకుండా తక్షణమే 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను సరఫరా చేయాలని, విద్యుత్ కొరత వల్ల ఇప్పటికే ఎండిపోయిన పంట పొలాలను అధికారులు పరిశీలించి, నష్టపోయిన రైతులకు తగిన ఆర్థిక సాయం అందించాలి, లో-వోల్టేజీ మరియు సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించి, రైతులకు నిరంతరాయంగా విద్యుత్ అందించాలని డిమాండ్ చేసినారు. అన్నదాతలను ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వీడకపోతే, రైతాంగాన్ని ఏకం చేసి సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణా, కొండమడుగు నాగమణి, మండల కమిటీ సభ్యులు మోటే ఎల్లయ్య, కొండపురం యాదగిరి, మద్యపురం బాల్ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**నోటీసులు అందుకున్న ఓటర్లు హియరింగ్‌కు హాజరయ్యేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు చర్యలు తీసుకోవాలి**

**రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ బి. చెన్నయ్య**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి(నాగర్ కర్నూల్):** నాగర్‌కర్నూల్ జిల్లాలో కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ బి. చెన్నయ్య బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు 96,911 మంది ఓటర్లకు హియరింగ్ నిర్వహించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఇంకా నోటీసులు అందుకొని హియరింగ్‌కు హాజరు కావాల్సిన వారు 18,700 మంది ఓటర్లు ఉన్నారని వెల్లడించారు. నోటీసులు అందుకున్న వారంతా సంబంధిత బూత్ లెవల్ అధికారుల (బీఎల్ఓ) సమక్షంలో హియరింగ్‌కు హాజరై, అవసరమైన పత్రాలను సమర్పించేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఆయన కోరారు. హియరింగ్ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా సంబంధిత ఓటర్లకు సమాచారం అందించి, వారు నిర్ణీత సమయంలో హాజరయ్యేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు చొరవ చూపాలని అదనపు కలెక్టర్ సూచించారు. అదేవిధంగా మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం ఇటీవల విడుదల చేసిన షెడ్యూల్‌ను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అదనపు కలెక్టర్ వివరించారు. షెడ్యూల్‌కు అనుగుణంగా అర్హులైన పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించారని తెలిపారు.

**ప్రధాన షెడ్యూల్**

28.09.2026 (సోమవారం): ఎన్నికల నిబంధనల ప్రకారం ఓటర్ల నమోదుకు ప్రజా ప్రకటన జారీ.

15.10.2026 (గురువారం): నోటీసు మొదటి పునఃప్రచురణ.

25.10.2026 (ఆదివారం): నోటీసు రెండో పునఃప్రచురణ.

06.11.2026 (శుక్రవారం): ఫారం--18 దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ.




20.11.2026 (శుక్రవారం): ముసాయిదా ఓటరు జాబితాల తయారీ, ముద్రణ పూర్తిచేయాల్సిన తేదీ. 25.11.2026 (బుధవారం): ముసాయిదా ఓటరు జాబితాల ప్రచురణ. 25.11.2026 నుంచి 10.12.2026 వరకు: ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ.

25.12.2026 (శుక్రవారం): క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారం, అనుబంధ జాబితాల తయారీ.

30.12.2026 (బుధవారం): తుది ఓటరు జాబితాల ప్రచురణ.

అర్హత కలిగిన పట్టభద్రులు నిర్ణీత గడువులో ఫారం--18 ద్వారా తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని ఎన్నికల అధికారులు సూచించారు. అర్హులైన ఓటర్లు ఎవరూ జాబితాలో తప్పిపోకుండా సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు ప్రజలు ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్‌ను అనుసరించి సహకరించాలని కోరారు. అర్హత కలిగిన పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకునేలా వారికి అవగాహన కల్పించడంతో పాటు, అవసరమైన చర్యల్లో రాజకీయ పార్టీలు అధికార యంత్రాంగానికి సహకరించాలని అదనపు కలెక్టర్ బి. చెన్నయ్య సూచించారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ ఎన్నికల విభాగమ అధికారులు తదితరులు ఉన్నారు.



## కల్వకుర్తిలో గణనాథుడి లడ్డూకు భారీ డిమాండ్

**రూ.50,116 పలికిన గణపతి లడ్డూ.. ఇల్లెందుల శ్రీనివాస్ కైవసం**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయంలో బుధవారం వినాయక నవరాత్రి ముగింపు కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. దేవాలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, లడ్డూ వేలం, వినాయక నిమజ్జనం, దసరా నవరాత్రి ఉత్సవాల కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న గణపతి లడ్డూ వేలం ఉత్సాహంగా సాగింది. మొదటి లడ్డూ రూ.50,116 ధర పలకగా ఇల్లెందుల శ్రీనివాస్ దక్కించుకున్నారు. రెండో లడ్డూను గంధం కిరణ్ ప్రసాద్ రూ.45,000కు కైవసం చేసుకున్నారు.అదేవిధంగా ఈ ఏడాది దసరా నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తుల సమక్షంలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కల్మిచర్ల గోపాల్, ప్రధాన కార్యదర్శులు నారాయణరాజు, పానుగంటి నవీన్, కోశాధికారులు గుబ్బ కిషోర్ కుమార్, వాస మనీష్, ఉత్సవ కమిటీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ బాదం రాఘవేందర్, మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు గంధం కిరణ్ ప్రసాద్, పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు వాస శేఖర్, చిగుళ్లపల్లి శ్రీధర్, గందె రవి, గంప వెంకటేష్, శివ్వ జగదీశ్వర్, గార్లపాటి శ్రీనివాసులు, గుగ్గిళ్ళ శంకర్, గుబ్బ వెంకటేష్, ఇల్లెందుల శ్రీనివాసులు, కొండూరు కృష్ణయ్య, గుబ్బ ప్రభాకర్, జూలూరు సత్యనారాయణ, సంబు ముత్యాలు, శివ్వ రాఘవేందర్, కల్వ ఆంజనేయులు, గంప శ్రీనివాసులు, మహిళా సంఘం అధ్యక్షురాలు గోవిందు మౌనికతో పాటు ఆర్యవైశ్య మహాసభ అనుబంధ సంస్థల సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా వినాయక నిమజ్జనం..!!

**- భక్తిశ్రద్ధల మధ్య గణనాథుడికి ఘన వీడ్కోలు**

**- సూరారం, అంబట్‌పల్లిలో ఘనంగా వీడ్కోలు**

**- భక్తిశ్రద్ధలతో సాగిన నిమజ్జన వేడుకలు**

**- వైభవంగా సాగిన గణనాథుడి ఊరేగింపు**

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు, యువత, మహిళలు, చిన్నారులు భారీగా తరలివచ్చి గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో కొనసాగాయి.

**సూరారంలో ఘనంగా గణనాథుడికి వీడ్కోలు..**

మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలో వినాయక నిమజ్జన వేడుకలు వైభవంగా జరిగాయి. ప్రత్యేక పూజలు, హారతుల అనంతరం వినాయక విగ్రహాలను ఊరేగింపుగా నిమజ్జన ప్రదేశానికి తరలించారు. యువత ఉత్సాహంగా పాల్గొనగా, మహిళలు భక్తిగీతాలతో గణనాథుడికి వీడ్కోలు పలికారు. 'గణపతి బప్పా మోరియా' నినాదాలతో గ్రామంలో భక్తి వాతావరణం నెలకొంది.

**అంబట్‌పల్లిలో భక్తుల సందడి.**

అంబట్‌పల్లి గ్రామంలోనూ వినాయక నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండపాల వద్ద ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించిన అనంతరం వినాయక విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. చిన్నారులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తుల నినాదాలతో గ్రామ పరిసరాలు మార్మోగాయి.

**ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం**

నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు, గ్రామస్తులు సమన్వయంతో వ్యవహరించారు. నిమజ్జన ప్రదేశాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేపట్టి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు. శాంతియుత వాతావరణంలో వేడుకలు ముగియడంతో గ్రామాల్లో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

**భక్తిశ్రద్ధలతో వీడ్కోలు..**

వినాయక చవితి సందర్భంగా తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న గణనాథుడికి చివరి రోజు భక్తులు కన్నులపండువగా వీడ్కోలు పలికారు. పూజలు, హారతులు, భక్తిగీతాలు, ఊరేగింపులతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. గణనాథుడిని నిమజ్జనం చేస్తూ వచ్చే ఏడాది మరింత వైభవంగా ఉత్సవాలు నిర్వహించాలని భక్తులు ఆకాంక్షించారు. మొత్తంగా మహాదేవపూర్ మండలంలోని సూరారం, అంబట్‌పల్లి తదితర గ్రామాల్లో వినాయక నిమజ్జన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలు, ఉత్సాహం, ప్రశాంత వాతావరణం మధ్య విజయవంతంగా ముగిశాయి.

